జ్వాల తెలుగు న్యూస్

RNI NO: TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

07 ఏప్రిల్ 2026 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 127


## పాలన కాదు.. పెత్తనం

**మోదీ, పినరయి ఇద్దరూ 'అహంకారులే'**
**కేరళలో బీజేపీ – ఎల్డీఎఫ్ మధ్య లోపాయికారీ ఒప్పందం**
**కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకే అదృశ్య హస్తం సాయం**
**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు**


త్రిస్సూర్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధాని మోదీ మరియు కేరళ సీఎం పినరయి విజయన్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వీరిద్దరూ ప్రజలతో కలిసి పనిచేయడం కంటే, వారిపై 'పాలన' సాగించాలనే అహంకార పూరిత మనస్తత్వం కలిగినవారని ఆయన ఆరోపించారు. 'ఇది మహారాజుల కాలం కాదు.. మేమే పాలించగలమని చెప్పుకోవడం కేరళ ప్రజలను కించపరచడమే" అని రాహుల్ వ్యాఖ్యానించారు.



2

## చొరబాటుదారులకు కొమ్ముకాస్తోన్న కాంగ్రెస్

**వైష్ణవ మఠాల భూములను ఆక్రమణదారులకు కట్టబెట్టారు**
**స్వదేశీయుల హక్కులను కాపాడేది బీజేపీయే**
**బార్పేట సభలో ప్రధాని మోదీ గర్జన**
**చొరబాటుదారులకు 'బాధితుల' ముద్ర కాంగ్రెస్‌పై విసుర్లు**



2

అసోంలోని బార్పేటలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శల వర్షం గుప్పించారు. రాష్ట్రంలో అక్రమ భూ ఆక్రమణలను అడ్డుకుంటుంటే కాంగ్రెస్ అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. చొరబాటుదారులను 'బాధితులు'గా చిత్రీకరించేలా కాంగ్రెస్ చట్టాలు తేవాలని చూస్తోందని, ఎవరైనా చొరబాటుదారు అని పిలిస్తే వారినే జైలుకు పంపేలా కుట్రలు చేస్తోందని మోదీ మండిపడ్డారు.



## తుమ్మిడిహట్టికి మోక్షం..

**అడవి బిడ్డల గడ్డపై అభివృద్ధి గర్జన!**
**పారిశ్రామిక హబ్‌గా జిల్లా..**
**జూన్ 2న ఎయిర్‌పోర్ట్ కలను సాకారం చేస్తాం**
**ఆదిలాబాద్ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కీలక ప్రకటన**
**జల సంకల్పం.. తుమ్మిడిహట్టితో తీరనున్న దశాబ్దాల దాహం**

**అదిలాబాద్ ఏప్రిల్ 06:** గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలిపశువైన తుమ్మిడిహట్టి ప్రాజెక్టును కాంగ్రెస్ సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది. "నాడు అన్యాయం జరిగింది నిజం.. నేడు ఆదిలాబాద్ పొలాల్లో గోదావరి నీళ్లు పారించడం మా బాధ్యత."అని ముఖ్యమంత్రి రైతులకు భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లా రూపురేఖలు మారి, పచ్చని పంటలతో కళకళలాడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఉపాధి వేట: దేశం చూపు ఆదిలాబాద్ వైపు!** జిల్లా యువతకు ఉపాధి కల్పనలో సరికొత్త అధ్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను ఏర్పాటు చేస్తూ, స్థానిక గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ ఇక కాగితాలకే పరిమితం కాదని, జూన్ 2వ తేదీ లోపు దీనికి శంకుస్థాపన చేసి పనులు పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు.

విద్యా విప్లవం: ఆదిలాబాద్‌కు స్వంత 'యూనివర్సిటీ' ఆధునిక విద్యకు దూరమైన జిల్లా బిడ్డల కోసం సీఎం బంపర్ ఆఫర్

మిగతా 2లో

## కుట్రలు వీడాయి... కొలువుల లెక్క తేల్చుతున్న సర్కార్!

# కొలువులు గెలిచాయి

**న్యాయపోరాటంలో 'ప్రజా ప్రభుత్వం' విజయం: సుప్రీం గ్రీన్ సిగ్నల్**

**టీజీపీఎస్సీ ప్రక్షాళన ఫలించింది.. పారదర్శకతకు పట్టాభిషేకం.**

**నియామక పత్రం అందినా నో జాయినింగ్**
**విచారణకు ఆదేశం!**
**60 రోజుల డెడ్‌లైన్ చేరని పక్షంలో తదుపరి నోటిఫికేషన్‌కే ఆ పోస్టులు**
**కేంద్ర కొలువులకే మొగ్గు.. రాష్ట్ర గ్రూప్ పోస్టులకు అభ్యర్థుల 'హ్యాండ్'**
**563 మంది గ్రూప్-1 అధికారులకు ముఖ్యమంత్రి అభినందనల వెల్లువ**




**హైదరాబాద్ ఏప్రిల్ 06:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరుకున్న వేళ, ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్ సర్వీసులకు ఎంపికై, నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థుల్లో ఎంతమంది విధుల్లో చేరారు? ఎంతమంది విముఖత చూపారు? అనే అంశాలపై సమగ్ర విచారణకు ఆదేశించింది.

**60 రోజుల గడువు.. లేదంటే క్యారీ ఫార్వర్డ్!**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి నియామక ఉత్తర్వులు అందిన 60 రోజులలోపు విధుల్లో చేరాల్సి ఉంటుంది. ఒకవేళ అభ్యర్థి గడువు పొడిగింపు కోరకపోతే, సదరు అభ్యర్థికి ఉద్యోగం పట్ల ఆసక్తి లేదని ప్రభుత్వం పరిగణిస్తుంది. అటువంటి పోస్టులను 'క్యారీ ఫార్వర్డ్' చేసి, తదుపరి నోటిఫికేషన్లలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఖాళీల వివరాలను సాధారణ పరిపాలన మరియు ఆర్థిక శాఖలకు పంపాలని అన్ని విభాగాలను ఆదేశించింది.

**నియామకాల్లో గ్రూప్-4 టాప్**

రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో చేపట్టిన నియామక ప్రక్రియలో గ్రూప్-4 పోస్టులే అత్యధికంగా ఉన్నాయి. ఇప్పటివరకు జరిగిన

మిగతా 2లో

## కోల్‌కత్తాపై పాక్ కన్ను



2


**మోదీ మౌనం వెనుక మర్మమేంటి?**
**దేశ రక్షణ కంటే ఓట్లే ముద్దా?**
**చేతకాకపోతే రాజీనామా చేయండి**
**నాడియా సభలో ప్రధానిపై దీదీ గర్జన**

కోల్‌కతా నగరాన్ని లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా తప్పుబట్టారు. సోమవారం నాడియా జిల్లాలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తూ, ప్రధానిపై విమర్శల వర్షం కురిపించారు.

## వరి పొలంలో వంచన

**'అన్నదాత' కంట్లో నకిలీ విత్తనాల మట్టి!**
**జనగామలో వింత పరిస్థితి..**
**నకిలీ విత్తనాల మాఫియా గుప్పిట్లో కొడకండ్ల మండలం**
**అడవిపాలు అవుతున్న రైతన్న ఆశలు**

2



## ఎస్ఎల్బీసీ పనుల్లో వేగం..

**రోజుకు 14 మీటర్లే లక్ష్యంగా సర్కార్ ప్రణాళిక**
**రంగంలోకి అత్యాధునిక డీబీఎం పరికరాలు**
**నీటి సామర్థ్యంలో మార్పు లేకుండా డిజైన్**
**షియర్ జోన్ల గుర్తింపుతో పకడ్బందీగా పనులు**




**హైదరాబాద్ ఏప్రిల్06:** దశాబ్దాల కల అయిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం పనులను పూర్తి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. రోజుకు కనీసం 10 నుంచి 14 మీటర్ల మేర తవ్వకం పనులు సాగేలా పనుల వేగాన్ని పెంచాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు పురోగతిపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తుండగా, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు.

**సాంకేతిక మార్పు – డీబీఎం విధానం:**

గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ప్రమాదం కారణంగా టీబీఎం యంత్రం దెబ్బతినడంతో, పాత పద్ధతికి స్వస్తి పలికారు. ప్రస్తుతం

మిగతా 2లో



2

## కోహెడ భూములపై 'రేవంత్' కన్ను..

**రూ. 3,000 కోట్ల స్కెచ్‌పై హరీశ్‌రావు నిప్పులు!**
**రైతుల మార్కెట్‌ను దళారులకు అప్పగిస్తారా?**
**టీజీఐఐసీకి బదలాయింపుపై బీఆర్ఎస్ సంచలన ఆరోపణలు**

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
మంగళవారం 07-04-2026

## కుట్రలు వీడాయి... కొలువులు గెలిచాయి

భర్తీ వివరాలు ఇలా ఉన్నాయి:
లి గ్రూప్-1: నియామక ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.
లి గ్రూప్-4: అత్యధికంగా 8,180 పోస్టులు.
లి గ్రూప్-3: 1,365 పోస్టులు.
లి గ్రూప్-2: 783 పోస్టులు.

**కేంద్ర ఉద్యోగాల వైపు మొగ్గు?**
గ్రూప్-1 వంటి ఉన్నత స్థాయి పోస్టులకు ఎంపికైన కొందరు అభ్యర్థులు అప్పటికే కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో మంచి జీతంతో పని చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మరికొందరు అభ్యర్థులకు ఇతర ప్రత్యామ్నాయ ఉద్యోగాలు రావడంతో ఈ పోస్టులను తిరస్కరిస్తున్నారు. ఇలాంటి కారణాల వల్ల ఏర్పడే ఖాళీలను ప్రభుత్వం ప్రస్తుతం గుర్తిస్తోంది.

**సుప్రీంకోర్టులో సర్కారుకు ఊరట**
మరోవైపు గ్రూప్-1 నియామకాల్లో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం నిరాకరించింది. దీంతో నియామక ప్రక్రియపై ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి.

**కుట్రలను ఛేదించి విజయం సాధించాం: సీఎం రేవంత్ రెడ్డి**
న్యాయస్థానం తీర్పుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "ఎన్ని కుట్రలు పన్నినా న్యాయ పోరాటంలో ప్రజా ప్రభుత్వమే విజయం సాధించింది" అని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన 563 మంది గ్రూప్-1 అభ్యర్థులకు అభినందనలు తెలుపుతూ, టీజీపీఎస్సీ వ్యవస్థలో పారదర్శకతను పునరుద్ధరించామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎస్ఎల్బీసీపనుల్లో వేగం..

అత్యాధునిక డీబీఎం (ఐదీవీ) సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థద్వారా హెలీ బోర్న్ సర్వే నిర్వహించి, నాలుగు ప్రధాన షియర్ జోన్లను గుర్తించారు. వాటికి అనుగుణంగానే ప్రస్తుతం తవ్వకాలు సాగుతున్నాయి.

**కొత్త డిజైన్.. పాత సామర్థ్యం:**
మొత్తం 43 కిలోమీటర్ల సొరంగంలో ఇంకా 9 కిలోమీటర్ల మేర తవ్వకం మిగిలి ఉంది. గతంలో వృత్తాకారంలో ఉన్న సొరంగాన్ని, ఇప్పుడు గుర్రపునాడ ఆకారంలో 9 మీటర్ల మేర తవ్వుతున్నారు. ఆకారం మారినా నీటిని తరలించే సామర్థ్యంలో ఎలాంటి మార్పు ఉండదని అధికారులు స్పష్టం చేశారు. పనులను మరింత వేగవంతం చేసేందుకు విదేశాల నుండి మరో 3, 4 ప్రత్యేక పరికరాలను తెప్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**నిధుల వెల్లువ - గడువు ఖరారు:**
ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు కోసం రూ.800 కోట్లు కేటాయించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ 2028 జూన్ నాటికి పనులన్నీ పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందించాలనే పట్టుదలతో ప్రభుత్వం ఉంది. పనుల పర్యవేక్షణ కోసం ఇప్పటికే ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయగా, గుత్తేదారులపై ఒత్తిడి పెంచి పనుల్లో జాప్యం లేకుండా చూస్తోంది.

## కోల్‌కత్తాపై పాక్ కన్ను....

**బెంగాల్ ఏప్రిల్ 06:** కోల్‌కతా నగరాన్ని లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా తప్పుబట్టారు. సోమవారం నాడియా జిల్లాలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తూ, ప్రధానిపై విమర్శల వర్షం కురిపించారు. "మోదీకి బంగాల్ ఎన్నికలు ముఖ్యం కానీ, దేశ రక్షణ ముఖ్యం కాదా? దాయాది దేశం మన నగరాన్ని బెదిరిస్తుంటే ఒక్క మాట కూడా మాట్లాడరా?" అని ఆమె నిలదీశారు. దేశానికి వచ్చే బెదిరింపుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నందుకు గానూ ప్రధాని తన పదవికి రాజీనామా చేయాలని మమత డిమాండ్ చేశారు.

**కోల్‌కతా జోలికి వస్తే చూస్తూ ఊరుకోం!**
దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. పాక్ రక్షణ మంత్రి ప్రేలాపణలపై "మేం కఠిన చర్యలు తీసుకుంటాం" అని మోదీ ఎందుకు ధైర్యంగా చెప్పలేకపోయారని ఆమె ప్రశ్నించారు. : దేశంపై వచ్చే ఏ దాడినైనా ఎలాగైతే అడ్డుకుంటామో, కోల్‌కతాపై వచ్చే హెచ్చరికలను కూడా అలాగే తిప్పికొడతామని, దీనిని మేం చూస్తూ ఊరుకోమని ఆమె హెచ్చరించారు.

**ఎన్నికల ప్రచారంలో పాక్ అంశం**
బంగాల్ ఎన్నికల పర్యటనలో ప్రధాని మోదీ కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని, జాతీయ భద్రతకు సంబంధించిన ఈ కీలక అంశాన్ని విస్మరించారని మమత ఆరోపించారు. పాక్ బెదిరింపులను ప్రధాని తన ప్రసంగాల్లో ప్రస్తావించకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటని ఆమె అనుమానం వ్యక్తం చేశారు.

## చొరబాటుదారులకు కొమ్ముకాస్తోన్న కాంగ్రెస్

**అస్సాం ఏప్రిల్ 06:** అసోంలోని బార్పేటలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శల వర్షం గుప్పించారు. రాష్ట్రంలో అక్రమ భూ ఆక్రమణలను అడ్డుకుంటుంటే కాంగ్రెస్ అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. చొరబాటుదారులను 'బాధితులు'గా చిత్రీకరించేలా కాంగ్రెస్ చట్టాలు తేవాలని చూస్తోందని, ఎవరైనా చొరబాటుదారు అని పిలిస్తే వారినే జైలుకు పంపేలా కుట్రలు చేస్తోందని మోదీ మండిపడ్డారు. శ్రీమంత శంకరదేవ వంటి వైష్ణవ సాధువుల మఠాలకు చెందిన వేల ఎకరాల భూమిని ఆక్రమణదారుల పరం చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ఆయన విమర్శించారు.

**అసోం సంస్కృతికి తీరని నష్టం**
అసోం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని కాంగ్రెస్ విస్మరించిందని ప్రధాని పేర్కొన్నారు. బోడో సామాజిక వర్గపు 'హుదుమ్ పూజ', కోచ్-రాజ్ బోంగ్షి వర్గపు 'బాతౌ' సంప్రదాయాలు ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటుతాయని, ఇలాంటి గొప్ప సంస్కృతి కంటే కాంగ్రెస్ రాజకీయ అధికారానికే పెద్దపీట వేసిందని ఆయన దుయ్యబట్టారు.

**మహిళా రిజర్వేషన్లపై స్పష్టత: ఏ రాష్ట్రానికీ నష్టం లేదు**
పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై వస్తున్న అపోహలను ప్రధాని పటాపంచలు చేశారు. జనాభా నియంత్రణ పాటిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు మరియు ఈశాన్య రాష్ట్రాల సీట్ల సంఖ్య లేదా ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గదని ఆయన హామీ ఇచ్చారు. మహిళల కోసం అదనపు సీట్లు కేటాయించేలా మరియు ప్రస్తుత సీట్లను పెంచేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, దీనిపై గందరగోళం సృష్టించవద్దని కోరారు.ఏప్రిల్ 16 నుంచి జరిగే ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించేలా ఒత్తిడి తీసుకురావాలని మహిళా లోకానికి పిలుపునిచ్చారు.

**డీలిమిటేషన్...రాజకీయ వ్యూహం**
2011 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ చట్టాన్ని ఆమోదించడానికి పార్లమెంట్‌లో 2/3వ వంతు మెజారిటీ అవసరం కావడంతో, ప్రతిపక్షాల మద్దతు కూడగట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. ఏప్రిల్ 16 నుండి జరిగే సమావేశాలు దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే అవకాశం ఉంది.

## పాలన కాదు.. పెత్తనం

**కేరళ ఏప్రిల్ 06:** త్రిస్సూర్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధాని మోదీ మరియు కేరళ సీఎం పినరయి విజయన్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వీరిద్దరూ ప్రజలతో కలిసి పనిచేయడం కంటే, వారిపై 'పాలన' సాగించాలనే అహంకార పూరిత మనస్తత్వం కలిగినవారని ఆయన ఆరోపించారు. 'ఇది మహారాజుల కాలం కాదు.. మేమే పాలించగలమని చెప్పుకోవడం కేరళ ప్రజలను కించపరచడమే" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

**బీజేపీ - సీపీఎం మధ్య 'సీక్రెట్ పార్టనర్‌షిప్'?**
కేరళలో ఎల్డీఎఫ్ ప్రభుత్వానికి బీజేపీ లోపాయికారంగా సహకరిస్తోందని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. తనపై కేసులు పెట్టి, ఎంపీ పదవిని, నివాసాన్ని లాగేసుకున్న కేంద్రం.. కేరళ ముఖ్యమంత్రిని, ఆయన కుటుంబాన్ని మాత్రం ఎందుకు తాకడం లేదని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల్లో మతం, దేవుడి గురించి మాట్లాడే మోదీ.. కేరళలో శబరిమల బంగారం మాయమైన అంశంపై ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. సీపీఎంను రక్షించడానికే మోదీ ఇక్కడ హిందూత్వాన్ని మర్చిపోయారని విమర్శించారు.

**'హూ ఎల్స్' నినాదంపై విసుర్లు**
కేరళ సీఎం విజయన్ చిత్రంతో ఉన్న "హూ ఎల్స్" (ఇంకెవ్వరు) అనే నినాదంపై రాహుల్ ఘాటుగా స్పందించారు.కేరళను పాలించడానికి ముఖ్యమంత్రి దేవుడు ఏమీ కాదని, రాష్ట్రంలో అపారమైన మేధస్సు ఉన్న మహిళలు, యువత ఉన్నారని గుర్తుచేశారు.ఈ నినాదం అహంకారానికి పరాకాష్ట అని, మోదీ, అమిత్ షా, హిమంత బిశ్వ శర్మలది కూడా ఇదే మనస్తత్వమని ఆయన దుయ్యబట్టారు.

**ప్రియాంక గాంధీ ఆరోపణలు: 'అధికారం కోసం సిద్ధాంతాల రాజీ'**
మరోవైపు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ కూడా ఎల్డీఎఫ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.పదేళ్లపాటు అధికారంలో కొనసాగడం కోసం సీపీఎం నేతృత్వంలోని కూటమి బీజేపీతో డీల్ కుదుర్చుకుందని ఆమె ఆరోపించారు.అధికారం కోసం ఎల్డీఎఫ్ తన సిద్ధాంతాలను, బాధ్యతలను పూర్తిగా గాలికి వదిలేసిందని పెరవూర్ ఎన్నికల మీటింగ్‌లో ఆమె విమర్శించారు.

**త్రిముఖ పోరులో కేరళ రాజకీయం** కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ అగ్రనేతల పర్యటనతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న ఎల్డీఎఫ్ మరియు బీజేపీలు ఒకే నాణేనికి రెండు పార్శ్వాలని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా యూడీఎఫ్ విజయం సాధించాలని కాంగ్రెస్ గట్టిగా ప్రయత్నిస్తోంది.

## తుమ్మిడిహట్టికి మోక్షం..

ప్రకటించారు. జిల్లాకు ప్రత్యేకంగా ఒక యూనివర్సిటీని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే తానే స్వయంగా వచ్చి దీనికి పునాది రాయి వేస్తానని పేర్కొనడం ద్వారా విద్యార్థి లోకంలో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

**ఆధ్యాత్మిక శోభ: గోదావరి తీరంలో 'టెంపుల్ టూరిజం'**
బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న పుణ్యక్షేత్రాలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక పథకాన్ని ప్రకటించారు.అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ. 220 కోట్లు కేటాయించి, దేశంలోనే మేటి సరస్వతి క్షేత్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయానికి కూడా మహర్దశ రాబోతోందని వెల్లడించారు.

**రాజకీయ సంస్కృతిలో మార్పు: 'ప్రత్యర్థులే తప్ప శత్రువులు కాదు'**
ప్రజాస్వామ్యంలో కొత్త ఒరవడిని చాటుతూ రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కూడా సమానంగా నిధులు కేటాయిస్తామని, అభివృద్ధిలో రాజకీయాలు చూడబోమని స్పష్టం చేశారు.గతంలో ఉన్న 'అరెస్టులు - గృహనిర్బంధాల' రాజకీయానికి స్వస్తి పలికి, అందరినీ కలుపుకుపోయే తత్వాన్ని చాటారు.

**ముఖ్యమంత్రి పంపిన బలమైన సందేశం:**
"ఆదాయం పెంచుదాం.. పేదలకు పంచుదాం! ఆదివాసీ బిడ్డల పోరాట పటిమ మాకు స్ఫూర్తి. మత్తు వదిలి యువత మైదానాల బాట పట్టాలి.. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి."

## కోహెడ భూములపై 'రేవంత్' కన్ను..

**రంగారెడ్డి (కోహెడ) ఏప్రిల్ 6** రాష్ట్ర రైతాంగ ప్రయోజనాల కోసం కేటాయించిన అత్యంత విలువైన కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ప్రస్తుత ప్రభుత్వ పెద్దల కన్ను పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "కబ్జాలకు కాదేదీ అనర్హం" అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, రూ. 3,000 కోట్ల విలువైన ఈ భూమిని కాజేసేందుకు ముఖ్యమంత్రి, ఆయన అనుయాయులు ప్రయత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం కోహెడలో నిర్వహించిన 'పండ్ల మార్కెట్ పరిరక్షణ సమావేశం'లో ఆయన మాట్లాడారు.

**అంతర్జాతీయ మార్కెట్‌కు తూట్లు.. దళారులకే ప్రాధాన్యం?**
భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని గత కేసీఆర్ ప్రభుత్వం 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పండ్ల మార్కెట్, పూలు, చేపల మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. లక్షలాది మంది రైతుల కోసం నిర్మించాల్సిన ఈ మార్కెట్‌ను పక్కనబెట్టి, నలుగురైదుగురు దళారుల కోసం ప్రభుత్వం తాపత్రయ పడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలోనే రూ. 17 కోట్ల పరిహారం చెల్లించామని, మార్కెట్ నిర్మాణం కోసం రూ. 350 కోట్లు బ్యాంకులో జమ చేశామని, వెయ్యి కోట్లతో డీపీఆర్ కూడా సిద్ధమైందని స్పష్టం చేశారు.

**టీజీఐఐసీకి బదలాయింపు.. భూదందాకు స్కెచ్!**
మార్కెటింగ్ శాఖ పరిధిలో ఉన్న ఈ భూమిని అకస్మాత్తుగా టీజీఐఐసీకి ఎందుకు బదలాయిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. మార్కెట్‌కు ప్రత్యామ్నాయంగా చూపిస్తున్న 'దిల్' భూములు కోర్టు వివాదాల్లో ఉన్నాయని, వాటిపై హైకోర్టు స్టే ఉందనే విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కేవలం కమీషన్ల కోసమే వివాదాస్పద భూములను రైతులకు అంటగట్టి, విలువైన కోహెడ భూములను తన అనుయాయులకు కట్టబెట్టాలని సీఎం చూస్తున్నారని ఆరోపించారు.

**నిషేధిత జాబితాతో రైతుల వేధింపులు**
రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి ఎకరాల భూమిని ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చి రైతులను ఇబ్బంది పెడుతోందని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. "కమీషన్లు ఇస్తేనే నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తున్నారు. కబ్జాల కోసం రైతుల భూములను లాక్కోవడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం" అని ధ్వజమెత్తారు.

**ఆందోళన హెచ్చరిక: 'బీఆర్ఎస్ పోరాటం ఆపదు'**
వెంటనే కోహెడలో పండ్ల మార్కెట్ పనులు ప్రారంభించకపోతే ప్రతిపక్షంగా తమ గళం విప్పుతామని హరీశ్‌రావు హెచ్చరించారు.వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే జోక్యం చేసుకుని ముఖ్యమంత్రిని ఒప్పించాలని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి తీరుతామని పిలుపునిచ్చారు.గడ్డిఅన్నారం మార్కెట్ ఎదుర్కొంటున్న ట్రాఫిక్, కాలుష్య సమస్యల నుంచి విముక్తి కలిగిస్తూ, రైతుల భవిష్యత్తు కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కడం దారుణమని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నేతలు, రైతులు పాల్గొన్నారు.

## వరి పొలంలో వంచన

**కొడకండ్ల, ఏప్రిల్ 6 :** ఆకాశం వైపు చూసి వానమ్మను వేడుకుని, అప్పులు తెచ్చి మరీ ఆశలతో వరి నాట్లు వేశాడు ఆ అన్నదాత. తీరా పంట చేతికి వచ్చే సమయానికి, పొలంలో మొలిచింది వరి కాదు.. వరిని పోలిన 'వంచన' అని తెలిసి ఆ రైతు గుండె పగిలింది. జనగామ జిల్లా కొడకండ్ల మండలంలో ఇప్పుడు ఎటు చూసినా రైతు ముఖంలో ఆవేదన, ఆగ్రహమే కనిపిస్తోంది.

**వరి మొక్కా? మాయా మొక్కా?**
సాధారణంగా వరి పొలంలో కలుపు తీయడం సహజం. కానీ, ఇక్కడ విత్తనమే కలుపుగా మారిన విచిత్ర పరిస్థితి. వరి మొక్కను అచ్చుగుద్దినట్లు పోలి ఉండే ఈ కలుపు మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. ఏది వరి మొక్కో, ఏది కలుపు మొక్కో తెలియక రైతులు తలలు పట్టుకుంటున్నారు. కలుపు అనుకుని పీకేస్తే పంట పోతుందేమోనని, ఉంచితే అసలుకే ఎసరు వస్తుందని అయోమయంలో మునిగిపోయారు.

**నమ్మించి గొంతు కోసిన 'ఆగ్రోస్' విత్తనాలు!**
ప్రైవేట్ వ్యాపారులను నమ్మక, ప్రభుత్వ గుర్తింపు ఉన్న 'ఆగ్రోస్' ద్వారా విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు కూడా చుక్కెదురైంది. పాలకుర్తికి చెందిన కమ్మగాని సోమయ్య అనే రైతు 3 ఎకరాల్లో డ్రమ్‌సీడ్ పద్ధతిలో వరి వేశాడు. విత్తనాలు నాణ్యమైనవి కాకపోవడంతో ఇప్పుడు పొలమంతా పిచ్చి మొక్కలతో నిండిపోయింది.ఎకరానికి వేల రూపాయలు ఖర్చు చేసి తెచ్చిన ఎరువులు, కూలీల ఖర్చు అంతా ఇప్పుడు పశువుల మేతగా మారుతోందని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు.

**నిద్రపోతున్న వ్యవసాయ శాఖ.. నిర్లక్ష్యపు నీడలో అన్నదాత!**
జిల్లాలో నకిలీ విత్తనాల దందా ఇంతలా సాగుతున్నా వ్యవసాయ శాఖ అధికారులు ఏం చేస్తున్నారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.మార్కెట్లోకి వచ్చే ప్రతి విత్తన బస్తాను తనిఖీ చేయాల్సిన అధికారులు ఏసీ గదులకే పరిమితమయ్యారా? పంటలు సర్వనాశనం అవుతున్నాయని రైతులు నెత్తీనోరు మొత్తుకుంటున్నా, క్షేత్రస్థాయిలో పర్యటించి భరోసా ఇచ్చే నాథుడే లేడు. అధికారుల నిర్లక్ష్యం నకిలీ విత్తన మాఫియాకు వరంగా మారింది.

**ప్రభుత్వం ఏం చేయాలి?** అప్పుల ఊబిలో ఉన్న రైతును ఈ నకిలీ విత్తనాలు మరింత లోతుకు తొక్కుతున్నాయి. నాసిరకం విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. పంట నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి, ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి. జనగామ జిల్లా రైతుల పరిస్థితి చూస్తుంటే.. "విత్తనం నాణ్యమైతేనే విందు భోజనం.. విత్తనం కలుపు అయితే కన్నీటి భోజనం" అన్న చందంగా ఉంది. ఈ సంక్షోభం నుంచి అన్నదాతను గట్టెక్కించే బాధ్యత పాలకులదే!

## చిత్తూరు అభివృద్ధి పనులపై మంత్రి నారాయణ సమీక్ష

### క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన

### అధికారులకు కీలక ఆదేశాలు

### గడువులోగా పూర్తి చేయాలని సూచన

**చిత్తూరు, ఏప్రిల్ 06 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సోమవారం చిత్తూరు నగరంలో పర్యటించి, అక్కడ కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. చిత్తూరు ఎమ్మెల్యే జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత మరియు మాజీ ఎమ్మెల్సీ దొరబాబుతో కలిసి ఆయన నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. ముఖ్యంగా నగరవాసులకు ఎంతో కాలంగా ఇబ్బందిగా మారిన సంతపేటలోని డంపింగ్ యార్డ్‌ను మంత్రి స్వయంగా పరిశీలించారు. వ్యర్థాల నిర్వహణ మరియు పారిశుద్ధ్య మెరుగుదల కోసం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. అనంతరం మంత్రి నారాయణ కట్టమంచి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను సందర్శించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా, నిర్ణీత గడువులోగా బైపాస్ రోడ్డు పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర విస్తరణ మరియు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఈ బైపాస్ రోడ్డు అత్యంత కీలకమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు.క్షేత్రస్థాయి పర్యటన ముగిసిన తర్వాత చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంత్రి నారాయణ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. నగరంలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు, తాగునీటి సరఫరా మరియు రోడ్ల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఏవైనా సాంకేతిక అడ్డంకులు ఉంటే వెంటనే తన



దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రభుత్వం పరంగా పరిష్కరిస్తామని అధికారులకు మంత్రి భరోసా ఇచ్చారు. చిత్తూరు నగరాన్ని ఒక ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నారాయణ పునరుద్ఘాటించారు. స్థానిక ఎమ్మెల్యేల సమన్వయంతో ప్రజల అవసరాలకు అనుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి పర్యటనతో చిత్తూరు నగర అభివృద్ధి పనుల్లో మరింత వేగం పుంజుకుంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

## అమీన్‌పూర్ ఎస్ఐ రామాంజనేయులు

**అమీన్‌పూర్ ఏప్రిల్ 06(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమీన్‌పూర్ ఎస్ఐ రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమీన్‌పూర్ పరిధిలోని బీఎస్ఆర్ కాలనీలో పోలీసు సిబ్బందితో కలిసి వారు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కాలనీవాసులతో మాట్లాడుతూ ఈ క్రింది కీలక సూచనలు చేశారు:

సైబర్ మోసాల పట్ల జాగ్రత్త: గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ వంటి వ్యక్తిగత వివరాలను ఎవరికీ షేర్ చేయకూడదని సూచించారు.

డైల్ 100 ప్రాముఖ్యత: ఏదైనా ఆపద కలిగినా లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 'డైల్ 100' కు కాల్ చేయాలని, తద్వారా పోలీసుల సాయం త్వరగా అందుతుందని వివరించారు.

అప్రమత్తతే రక్షణ: సాంకేతికతను వాడుకుంటూ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని, సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండడమే ఈ నేరాలకు అడ్డుకట్ట వేసే మార్గమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ పోలీసు సిబ్బంది మరియు కాలనీ నివాసితులు పాల్గొన్నారు.



# మూడు కోట్ల 25 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జిఎంఆర్..

**అమీన్ పూర్ ఏప్రిల్ : 06(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సాయి అంబికా కాలనీ నుండి ఐలాపూర్ తాండ వరకు, లాలా బాయి కాలనీ నుండి బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా వరకు మూడు కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు మరియు బిటి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఉదయం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి . నూతన రహదారుల నిర్మాణం ద్వారా ఆయా కాలనీల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా రహదారుల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఈఈ సురేష్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, మాజీ, సర్పంచులు, కృష్ణ, మల్లేష్,మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, తలారి రాములు, కొల్లూరి గోపాల్, సత్యనారాయణ,కొల్లూరి యాదగిరి, దశరథ్, చౌటకురి మహిపాల్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, కృష్ణ, ఎర్రోళ్ల పాండు, యాకాలనీవాసులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# అధునాతన ఔషధ పరిశోధనలో సమగ్ర శిక్షణ

### గీతంలో ప్రారంభమైన

### నాలుగు రోజుల ఫార్మాఎక్స్ ప్లోర్-2026

**పటాన్ చెరు ఏప్రిల్ 06 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు బి.ఫార్మ్ చివరి ఏడాది విద్యార్థుల కోసం 'ఫార్మాఎక్స్ ప్లోర్-2026: అధునాతన ఔషధ పరిశోధన అంతరంగం' అనే నాలుగు రోజుల ప్రయోగశాల సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.అత్యాధునిక పరిశోధనా సదుపాయాలు, వర్ధమాన ఔషధ అభివృద్ధి సాంకేతికతలను ఔత్సాహిక ఫార్మసిస్టులు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక విశిష్ట వేదికను కల్పించింది. ఇందులో పాల్గొంటున్నవారు అధ్యాపకులు, పరిశోధకులతో చురుకుగా సంభాషిస్తూ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో విస్తృతంగా ఉపయోగించే ఆధునిక పరికరాలు, వినూత్న పరిశోధన సాధనాలతో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతున్నారు.సమగ్ర అభ్యాస అనుభవంలో భాగంగా, విద్యార్థులను మార్గదర్శక ప్రయోగశాల పర్యటలకు తీసుకెళ్లి, అత్యాధునిక విశ్లేషణాత్మక పరికరాలను ప్రత్యక్షంగా చూసేందుకు వీలు కల్పిస్తున్నారు. మోల్ సాఫ్ట్ సాధనాలను ఉపయోగించి కంప్యూటేషనల్ డ్రగ్ డిజైన్ పై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. అలాగే అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలలో త్రీడీ ప్రింటింగ్ అనువర్తనంపై ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తున్న కీలక సాంకేతికతలలో హై-ఫెర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమాటోగ్రఫీ (హెచ్పీఎల్సీ), ప్రిపరేటివ్ హెచ్పీఎల్సీ, హై-ప్రెజర్ హోమోజనైజర్స్ (హెచ్.పీ.హెచ్), రియోమీటర్ల వంటి అధునాతన ఫార్ములేషన్ అభివృద్ధి పరికరాలతో పాటు, ఇతర అత్యాధునిక ఔషధ విశ్లేషణ పరికరాలున్నాయి.ఈ కార్యక్రమం అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలు, ఫార్ములేషన్ అభివృద్ధి, ఔషధ ఉత్పత్తులు ప్రయోగశాల స్థాయి పరిశోధన నుంచి పారిశ్రామిక తయారీకి మారే కీలక పరివర్తనపై లోతైన అవగాహనను కల్పిస్తోంది. ఔషధ ఉత్పత్తుల భద్రత, సమర్థతను నిర్ధారించడంలో కీలకమైన అంశాలైన ప్రక్రియ ఆప్టిమైజేషన్, నాణ్యత హామీ, నియంత్రణ నిబంధనలు అమలుపై ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ పర్యవేక్షణలో, అధ్యాపక బృంద సహకారంతో డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ పూజా మిట్టల్ తదితరులు ఈ కార్యక్రమాన్ని సమర్థంగా సమన్వయం చేస్తున్నారు. ఇది గురువారం వరకు కొనసాగనుంది. అనుభవపూర్వక అభ్యాసం పట్ల గీతం యొక్క నిబద్ధతకు, విద్యా పరిజ్ఞానానికి, పరిశ్రమ ఆధారిత ఔషధ పరిశోధనలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికి చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తోంది.





# క్యాన్సర్ కు రక్షణ హెచ్.పి.వి టీకా : వైద్యాధికారి అన్వర్



**పాపన్నపేట,ఏప్రిల్,6,మెదక్ టుడే న్యూస్:**9 నుండి 14 సంవత్సరాల బాలికలకు ఉచిత హెచ్.పి.వి టీకాలు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి అన్వర్ తెలిపారు. సోమవారం పాపన్నపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



హెచ్.పి.వి టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. గర్భశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు ఈ టీకా తోడ్పడుతుందన్నారు. తొలి రోజు 16 మంది బాలికలకు ఈ టీకాలు వేశారు. తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,హెల్త్ సిబ్బంది రాజశ్రీ,ఉపసర్పంచ్ సద్దామ్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# కొలుపుల రామస్వామి కి దళిత రత్న అవార్డు




**చేగుంట ఏప్రిల్ 6 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం రుక్మాపూర్ ఉప సర్పంచ్, చేగుంట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కి మనవతావాది బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి సమతా వాది బాబు జగజ్జీవన్ రామ్ గారి 119వ జయంతి మహోత్సవం లో రవీంద్ర బారతి హైదరాబాద్ కొలుపుల రామస్వామి రుక్మాపూర్ ఉపసర్పంచ్, ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు దళిత రత్నా అవర్డ్ గౌ"శ్రీ దొమ్మాటి సుదర్శన్ బాబు గౌ"డా" అల్లిబిల్లి మహేందర్ కో-చేర్మన్ జయంతి ఉత్సహ



కమిటీ గార్లచేతులమిదుగ దళిత రత్నా అవర్డ్ ఇవడం జరిగింది.ఈ గౌరవం కొలుపుల రామస్వామి 34 సంవత్సరాల బడుగు బలహీన బహుజన వర్గాల ఉద్యమకారుడు గ 1992లో కంగ్రేసు రాజివ్ మనవసెవ కృష్ణ ప్రజాశక్తి 1994లో అంబేద్కర్ దళిత సేనా 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమకారుడు గా 2024నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుడు గా కష్టపడినా వ్యక్తి కొలుపుల రామస్వామి ఇప్పుడు 2025-2026 ల రుక్మాపూర్ ఉపసర్పంచ్ 05-04-2026 న నాకు దళిత రత్నా రావడం అదృష్టంగా భావిస్తున్నాను ఈరోజు ఈ అవర్డ్ ఇచ్చిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నాతోటి ఉద్యమకారు లకు వందనాలు అని అన్నారు.

# సాగునీటి సంఘాలదే జల భద్రత బాధ్యత

**శ్రీకాకుళం, ఏప్రిల్ 06** : శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని సంతబొమ్మాళి మండలం నౌపాడ ఆర్ ఆ ఆర్ కాలనీలో "నీటి భద్రత -- సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మూలపేట పోర్టు నిర్వాసితుల కాలనీల్లో పర్యటించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. భూమిలో నీరు ఉండటం అనేది ఒక రిజర్వ్ బ్యాంక్ లాంటిదని, జల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులు నింపడం, ఇంకుడు గుంతల నిర్మాణం మరియు చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. మూలపేట నిర్వాసితులు ఎదుర్కొంటున్న తీవ్రమైన తాగునీటి సమస్యపై మంత్రి అచ్చెన్నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాబోయే 90 రోజుల్లోగా కాలనీలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. దేవునల్తాడ నుండి పైపుల ద్వారా వంశధార నీటిని అందించేందుకు చర్యలను వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాసితులను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60 వేల నీటి సంఘాలు రాబోయే 100 రోజుల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేసి భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ప్రయోజనాల విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రాజీ పడదని, 30 ఏళ్ల నేరడి బ్యారేజ్ వివాదాన్ని పరిష్కరించడం తమ ప్రభుత్వ ఘనతని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 18 నెలల పాటు కోర్టులో గట్టిగా పోరాడి ట్రిబ్యునల్ నుండి గ్రీన్ సిగ్నల్ సాధించడం శ్రీకాకుళం జిల్లాకు దక్కిన చారిత్రాత్మక విజయమని కొనియాడారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం పూర్తైతే జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ అవసరం చాలా వరకు తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు సాగునీరు మరియు పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా కోసం ప్రభుత్వం ఒక పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోందని రైతులకు భరోసా ఇచ్చారు. గత పాలకులు వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో భారీ అవినీతికి పాల్పడటమే కాకుండా, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా పనులను నిలిపివేశారని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం ఆ నిలిచిపోయిన బిల్లులను క్లియర్ చేసి పనులను తిరిగి ప్రారంభిస్తున్నామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధికి, ముఖ్యంగా జలధార వంటి పథకాల ద్వారా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
మంగళవారం 07-04-2026

# జీహెచ్ఎంసీ అధికారుల తీరుపై 'మండే' మంట..

**ఒకరికి ఒక న్యాయం.. మరొకరికి మరో న్యాయమా?**

**తొలగింపుల్లో పక్షపాత ధోరణిపై షాపు యజమానుల ఆగ్రహం**

**మళ్లీ రోడ్డుపైకి చేరిన కంటైనర్లు, బండ్లు.. పట్టించుకోని టౌన్ ప్లానింగ్ విభాగం**

**బీరంగూడ మండే మార్కెట్ వద్ద కొనసాగుతున్న ఆక్రమణల పర్వం**

**అమీన్‌పూర్, ఏప్రిల్ 06 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్ వద్ద టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. వారం రోజుల క్రితం భారీ హడావుడి చేస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించిన అధికారులు, ఇప్పుడు మళ్లీ పాత పరిస్థితి నెలకొన్నా కళ్లు మూసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల పక్షపాత వైఖరిపై స్థానిక షాపు యజమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అప్పుడు జేసీబీలతో హడావుడి.. ఇప్పుడు మౌనం ఎందుకు?

వారం క్రితం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా టౌన్ ప్లానింగ్ అధికారులు జేసీబీల సహాయంతో అనేక షెడ్లను, ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా తొలగించారు. అయితే, ఇదే సమయంలో కొన్ని కంటైనర్లు మరియు బండ్ల యజమానులకు మాత్రం 'రేపు తీస్తాం' అని సమయం ఇవ్వడం గమనార్హం. అధికారులు ఇచ్చిన గడువు ముగిసి వారం గడుస్తున్నా, ఆ కంటైనర్లు అక్కడే తిష్ట వేయడమే కాకుండా, యధావిధిగా వ్యాపారాలు సాగిస్తుండటం గమనార్హం.

షాపు యజమానుల ప్రశ్నలు:

స్థానికంగా ఉన్న షాపు యాజమాన్యాలు అధికారులను ఈ క్రింది విధంగా నిలదీస్తున్నారు:

లి చట్టం అందరికీ ఒకేలా ఉండదా? కొందరి షెడ్లను జేసీబీలతో కూల్చివేసి, మరికొందరికి వెసులుబాటు కల్పించడం వెనుక అంతర్యమేమిటి?

లి మళ్లీ ఆక్రమణలు ఎలా వెలిశాయి? అధికారులు తొలగించిన మరుసటి రోజు నుంచే రోడ్డు మీద మళ్లీ బండ్లు, కంటైనర్లు ఎలా వచ్చాయి? వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

లి ట్రాఫిక్ ఇబ్బందులు పట్టవా? ప్రధాన రహదారిపై ఉన్న ఈ ఆక్రమణల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం ఎందుకు మౌనంగా ఉంది?

అధికారులు స్పందించాలి:

కేవలం చిన్న చిన్న వ్యాపారస్తులను, షాపుల షెడ్లను టార్గెట్ చేసి, పెద్ద పెద్ద కంటైనర్లను వదిలేయడం అధికారుల అవినీతికి లేదా నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి, ఎటువంటి వివక్ష లేకుండా రోడ్డుపై ఉన్న ఆక్రమణలన్నింటినీ తక్షణమే తొలగించాలని బీరంగూడ వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు.





# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం



**రేణిగుంట ఏప్రిల్ 6.** తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు విజిబుల్ పోలీసింగ్‌ను విస్తృతంగా అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా ప్రధాన రోడ్లు, బహిరంగ ప్రదేశాలు మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు బలగాల ఉనికిని పెంచి నిరంతరం క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు.?నేరాల నియంత్రణకు ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో సాంకేతికతను జోడించి, డ్రోన్ కెమెరాల ద్వారా అనుమానాస్పద కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నామని సీఐ పేర్కొన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం అందినా లేదా డ్రోన్ల ద్వారా గుర్తించినా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించడమే తమ లక్ష్యమని, చట్టాన్ని అతిక్రమించే వారి పట్ల పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా జయచంద్ర స్పష్టం చేశారు.

# ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**కడప, ఏప్రిల్ 6** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా నాణ్య మైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశహాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, డి ఆర్ ఓ మల్లికార్జున వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ సుబ్రమ ణ్యం,డి.ఆర్.డి.ఏ. పి.డి. జి.రాజ్యలక్ష్మి,ఇన్చార్జి డిపిఓ వెంకట సుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

**సూళ్లూరుపేట, ఏప్రిల్ 6** : ప్రముఖ పారిశ్రామికవేత్త, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు సోమవారం సూళ్లూరుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆయన నివాసంలో జరిగిన ఈ వేడుకలకు టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి కుంచం దయాకర్ హాజరై జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్, గంగా ప్రసాద్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ, గంగా ప్రసాద్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో ముందుండాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో తూపిలి చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి కూడా పాల్గొని గంగా ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలలో గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంటులో అమరావతి బిల్లు ఆమోదం...ఆంధ్రుల చారిత్రక విజయం

**- కొడవలూరులో టిడిపి నాయకుల భారీ ర్యాలీ.**

**- వేమిరెడ్డి దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో ప్రతిధ్వనించిన కొడవలూరు.**

**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రంలోని కూటమి ప్రభుత్వ నేతలకు కృతజ్ఞతలు.**

**కోడవలూరు,ఏప్రిల్ 6**: అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందడంపై కోవూరు నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు కొడవలూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ ర్యాలి నిర్వహించారు. అమరావతి మన రాజధాని అంటూ కార్యకర్తల నినాదాలతో కొడవలూరు గ్రామ వీధులు మారు మోగాయి. చారిత్రాత్మకమైన అమరావతి బిల్లును పార్లమెంటులో ఆమోదించేలా కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు కేంద్రంలోని కూటమి ప్రభుత్వ నేతలకు ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ?అమరావతి మన రాష్ట్ర శాశ్వత రాజధాని దీనిని ఎవరూ మార్చలేరని టీడీపీ నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీమండల స్థాయి నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు మరియు సామాన్య ప్రజలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఘనంగా ప్రారంభమైన పార్లమెంట్ స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్

**- ఎంపీ విపిఆర్ జన్మదినం సందర్భంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్న డా.అర్జున్‌రెడ్డి యూత్**

**- క్రీడాజ్యోతి వెలిగించి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఏఎస్పీ సౌజన్య.**

**- విపిఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలతో పాటు క్రీడలను ప్రోత్సహించడం హర్షణీయం**

**- నెల్లూరు పార్లమెంట్ స్థాయిలో పాల్గొననున్న 56 జట్లు**

**బుచ్చిరెడ్డి పాళెం, ఏప్రిల్ 6** : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వి పి ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు లో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌ను ఏఎస్పీ సౌజన్య క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం మైదానంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య బ్యాటింగ్ చేసి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సౌజన్య మాట్లాడుతూ..... క్రీడలు శారీరక ధృఢత్వానికే కాకుండా యువత సన్మార్గంలో నడిచేందుకు తోడ్పడతాయన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేలా ప్రోత్సహిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మరియు విపిఆర్ ఫౌండేషన్ సేవలను ఆమె కొనియాడారు. ఇలాంటి క్రీడా పోటీలు మరిన్ని జరగాలని ఆమె ఆకాంక్షించారు. నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ..... క్రీడలు యువతలో సమిష్టితత్వాన్ని పెంపొందిస్తాయని, విపిఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలతో పాటు క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రశంసించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్ చేపట్టిన ఈ భారీ క్రీడా వేడుక పట్ల జిల్లా యువత హర్షం వ్యక్తం చేస్తోంది. అన్ని వసతులతో అద్భుతమైన ఏర్పాట్ల మధ్య, ఏప్రిల్ 6 నుండి 19వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో నెల్లూరు, కోవూరు, ఆత్మకూరు, కావలి, కందుకూరు, నెల్లూరు సిటీ, రూరల్, మరియు ఉదయగిరి నియోజకవర్గాల నుండి మొత్తం 56 జట్లు తలపడుతున్నాయి. విజేతకు ప్రథమ బహుమతి 1 లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి 75 వేలు, తృతీయ బహుమతిగా 50 వేలు, నాల్గవ బహుమతిగా 25 వేల రూపాయలు అందజేయనున్నారు. బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్ మరియు మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌లకు 10 వేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకం అందించనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం మండల రూరల్ టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, అగ్రికల్చర్ బ్యాంక్ చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కె వి శేషయ్య, నీటి సంఘం అధ్యక్షులు హరికృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు వింజం రామనాయుడు, టంగుటూరు మల్లారెడ్డి, జొన్నవాడ టెంపుల్ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం, లక్ష్మీ కాంతమ్మ, షేక్ పర్వీన్ లతో పాటు పెద్ద సంఖ్యలో యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA-502303- Gmail.